క్లుప్తంగా

సిక్కిం సీఎంకు సన్మానం



సీఎంను సన్మానిస్తున్న పంతులు శ్రీనివాస్

నల్లగొండ టౌన్ : సిక్కిం రాజధాని గాంగ్టక్‌లో జరిగిన సిక్కిం ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్ 25వ సిల్వర్‌జూబ్లీ ఉత్సవాల్లో పాల్గొన్న ఆ రాష్ట్ర సీఎం ప్రేమ్‌సింగ్ తమంగ్ గోలేని ఆల్‌ఇండియా డ్రైవర్ల సంఘం ఉపాధ్యక్షుడు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు, నల్లగొండ పట్టణానికి చెందిన పంతులు శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ మంజిత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కనీస మద్దతు ధర ఇవ్వాలి

నల్లగొండటౌన్: రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని అఖిల భారత రైతు కూలి సంఘం ప్రధాన కార్యదర్శి పంగ రవి కోరారు. బుధవారం నల్లగొండలో జరిగిన అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నకిలీ విత్తనాల సరఫరా అరికట్టాలని, ఎన్నికల ముందు ప్రభుత్వం ప్రకటించిన హామీలు అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కోమటిరెడ్డి అనంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చండూరు : చెక్కులు అందిస్తున్న నాయకులు

చండూరు : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మున్సిపల్ కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మున్సిపల్, మండల పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్, కొరిమి ఓంకారం, కోడి శ్రీనివాసులు, కోడి గిరిబాబు, జనార్దన్, నల్లగంటి మల్లేష్, రాంమూర్తి, గంట సత్యం, పల్లె వెంకన్న, శేఖర్, కల్లెట్ల మారయ్య, ఇరిగి వెంకటేశం, మాస కృష్ణ, గుంటి శ్రీను, జనార్దన్, అశోక్, శంకర్ పాల్గొన్నారు.

మర్రిగూడ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు. తిరగండ్లపల్లి గ్రామానికి చెందిన నారోజు హైమావతికు మంజూరైన రూ.12500, ఉడుతల శోభకు మంజూరైన రూ.60వేల విలువ గల చెక్కులను ఆయన అందజేశారు.

బెల్ట్‌షాపుల నిర్మూలన కమిటీ ఎన్నిక



ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు

మర్రిగూడ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని తిరగండ్లపల్లి గ్రామంలో బుధవారం బెల్ట్ షాపుల నిర్మూలన కమిటీని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా కొలుకులపల్లి శంకర్, సభ్యులుగా అయితపాక జంగయ్య, సిద్దాపురం జంగయ్య, రామిడి రామచంద్రారెడ్డి, నీలకంఠం కృష్ణయ్య, రామిడి జంగారెడ్డి, బత్తులకేసరి భానుప్రకాశ్, వల్లపు కృష్ణయ్య, పోలె జంగయ్య, వెంకటయ్య, రామిడి రాజు ఎన్నికయ్యారు. అనంతరం కమిటీ సభ్యులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి బెల్ట్ షాపుల నిర్మూలనకు ప్రజలు కృషి చేయాలని కోరారు. ఈ ర్యాలీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నెలరోజుల్లోనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

చిట్యాల: కుల వృత్తి నిర్వహణలో మృతి చెందిన కల్లు గీతకార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఎక్స్‌గ్రేషియా నెల రోజుల్లోనే చెల్లించాలని కల్లు గీతకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు డిమాండ్ చేశారు. చిట్యాలలో బుధవారం జరిగిన కల్లు గీతకార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్లు గీతకార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలన్నారు. కల్లుగీత సొసైటీల్లో సభ్యత్వం కలిగిన కార్మికులందరికీ కాటమయ్య కవచాలను ప్రభుత్వం అందించాలన్నారు. నీరా కేఫ్‌ల నిర్వహణను టూరిజం డిపార్ట్‌మెంటు నుంచి గీతకార్మికుల కార్పొరేషన్‌కు అప్పగించాలని డిమాండ్ చేశారు. సంఘం మండల అధ్యక్షుడు మామిడి హనుమంతు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కార్యదర్శి గుణగంటి కృష్ణ, మండల కమిటీ సభ్యులు గుణగంటి భిక్షపతి, కొత్తపల్లి శ్రీధర్, పాలెం సత్తయ్య, బూరుగు శ్రీను, గుండాల యాదయ్య, బియ్యపు అంజయ్య, పంతంగి వెంకన్న, కాసుల సత్యనారాయణ, రేగట్టె నర్సింహ పాల్గొన్నారు.

వన మహోత్సవానికి సన్నద్ధం

- నీలగిరి మున్సిపాలిటీలో 1.80 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం
- రోడ్ల వెంట, ప్రకృతి వనాల్లో నాటేలా ప్రణాళిక
- ఇళ్లలో పెంచేవారికే ఇవ్వాలని నిర్ణయం



నర్సరీలో ఉన్న మొక్కలు

నల్లగొండ టూటౌన్ : అటవీ విస్తీర్ణం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్న విషయం తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో హరితహారం కార్యక్రమం పేరుతో మొక్కలు నాటగా.. కాంగ్రెస్ ప్రభుత్వం వన మహోత్సవం అని పేరు మార్చింది. ఇప్పటికే నర్సరీల్లో పెంచిన మొక్కలను నాటేందుకు మున్సిపల్ యంత్రాంగం సన్నద్ధం అవుతోంది. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నీలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డుల్లో మొక్కలు నాటడంతోపాటు ప్రజలకు అవసరమైన మొక్కలు పంపిణీ చేయనున్నారు.

అడిగిన వారికే మొక్కలు..

గతంలో మాదిరిగా కాకుండా ప్రజలకు అవసరమైతేనే మొక్కలు ఇవ్వాలని, బలవంతంగా ఇవ్వకూడదని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. అడిగిన వారికే మొక్కలు ఇచ్చి నాటిస్తే ఫలితం ఉంటుందని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేసినట్లు తెలిసింది. ఇచ్చిన ప్రతి మొక్కను నాటించేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు. 1.60 లక్షల మొక్కలు పంపిణీ చేయాలని గతంలోనే అధికారులు నిర్ణయించారు. అదేవిధంగా రోడ్ల వెంట 10 వేల మొక్కలు, పట్టణ ప్రకృతి వనాల్లో మరో 10 వేల మొక్కల చొప్పున మొత్తం 1.80 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నర్సరీల్లో వేప, రాగి, సలోరు, పటోడియా, బకూనియా తదితర మొక్కలు అందుబాటులో ఉన్నాయి. కాగా ఈ నెలలోనే వన మహోత్సవ కార్యక్రమం జరగాల్సి ఉండగా వర్షాలు కురవకపోవడంతో ఆలస్యం అవుతోందని అధికారులు చెబుతున్నారు. వచ్చే నెలాఖరులోగా మొక్కలు నాటే కార్యక్రమం పూర్తయ్యే అవకాశం ఉంది.

ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటిస్తాం

> వన మహోత్సవం కార్యక్రమాన్ని వేగవంతం చేసి ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటిస్తాం. పట్టణ ప్రకృతి వనం, రోడ్ల వెంట 20 వేల మొక్కలు నాటాలని నిర్ణయించాం. మొక్కలు వృథా కాకుండా అవసరం ఉన్న వారికే మొక్కలు అందిస్తాం.
>
> –వెంకన్న, మున్సిపల్ డీఈ

గతంలో మొక్కల పంపిణీలో అక్రమాలు..

నల్లగొండ పట్టణంలోని వివిధ కాలనీల్లో గతంలో మొక్కల పంపిణీలో అక్రమాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. నర్సరీ నుంచి తీసుకునే మొక్కల వివరాల సమగ్రంగా లెక్క వేయకుండా ఇష్టం వచ్చినంత సంఖ్య రాసుకున్నట్లు గతంలో ప్రచారం జరిగింది. ఉదాహరణకు వెయ్యి మొక్కలు ఇస్తే ఐదు వేల మొక్కలు ఇచ్చినట్లు నర్సరీ నిర్వాహకులు లెక్కలు రాశారనే విమర్శలు ఉన్నాయి. నర్సరీ నుంచి తీసుకునే ప్రతి మొక్క లెక్క రాసుకుంటే అక్రమాలకు చెక్ పెట్టవచ్చనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో మాదిరిగా కాకుండా బాధ్యత కలిగిన ఉద్యోగుల ద్వారా మొక్కల లెక్క పక్కాగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

• ఆషాఢం గోరింటాకు పండుగ



ఆషాఢమాసం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని ముషంపల్లి రోడ్డు ధాత్రి నగర్‌లో బుధవారం గోరింటాకు పండుగను ఘనంగా జరుపుకున్నారు. కాలనీ మహిళలు ఒకరికొకరు గోరింటాకు పెట్టుకున్నారు. -రామగిరి(నల్లగొండ)

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

చిట్యాల : ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఒకే విడతలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు, గీతపనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులుగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో బుధవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీంలను వెంటనే అమలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇంటి పథకాన్ని వెంటనే అమలు చేసి ఇళ్లు లేని పేదలకు ఇప్పటికే నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పంపిణీ చేయాలన్నారు. సీపీఐ నాయకుడు ఏర్పుల రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, సహాయ కార్యదర్శి కేతరాజు అంజయ్య, బొడిగె బక్కశెట్టి, జిల్లా యాదయ్య, రెడపాక శేఖర్, రత్నం లింగస్వామి, నమ్ముల స్వామి, చెరుకు వెంకటేష్, గరిషె శంకరయ్య పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత విస్తర్లతో ఆరోగ్యానికి మేలు



విస్తరాకుల తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): ప్లాస్టిక్ రహిత విస్తరాకులతో ఆరోగ్యానికి మేలు జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో చెట్ల ఆకులతో విస్తరాకుల తయారీ కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మోదుగు, అడ్డ ఆకులతో తయారైన పర్యావరణహితమైన విస్తరాకుల్లో తింటే అనారోగ్య సమస్యలు తలెత్తవన్నారు. కార్యక్రమంలో నిర్వాహకురాలు నెర్మట లక్ష్మి రవీందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి, సురేష్‌గుప్తా, సాయి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నల్లగొండ పట్టణంలోని ఆర్టీసీ కాలనీ శ్రీ కృష్ణ ఆలయంలో ఆగస్టు 26వ తేదీన జరగనున్న శ్రీ కృష్ణ జయంతి ఉత్సవాల పోస్టర్‌ను మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి, ఆలయ చైర్మన్ అంజిరెడ్డి, కమిటీ సభ్యులు పరమేష్, కర్నె వరప్రసాద్, నాగరాజు, జిల్లపల్లి యాదయ్య, రఘురాంరెడ్డి, జనిగల రాములు, సిరిగిరి వెంకట్‌రెడ్డి, నిర్మల, రజిత, సువర్ణ, పూజారి ఆచార్య శర్మ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న సుశృత గ్రామీణ వైద్యులు

నల్లగొండ టౌన్ : పీఎంపీ, ఆర్ఎంపీల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించిన నేపథ్యంలో బుధవారం సుశృత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక గడియారం సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పానుగోటి హనుమంతరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి తమ విన్నపాన్ని ఆలకించి తమ సమస్యలకు పరిష్కారం చూపడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమంలో భాగస్వాములమై తమవంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శి జి.నర్సింహారెడ్డి, కోశాధికారి సీహెచ్ బ్రహ్మాచారి, డీఎస్ఎస్ చారి, నసీరుద్దీన్, ఆమనగంటి కృష్ణారెడ్డి, పి.వెంకటేశ్వర్లుగౌడ్, రాజశేఖర్‌రావు, యాదగిరి, లింగరాజుగౌడ్, బి.గణేశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం

శాలిగౌరారం: ఆయిల్‌పామ్ సాగుచేస్తే అధిక ఆదాయం పొందవచ్చని నకిరేకల్ డివిజన ఉద్యానవన అధికారి రావుల విద్యాసాగర్ అన్నారు. మండలంలోని శాలిలింగోటంలో దేశబోయిన సురేశ్ రైతు వ్యవసాయ క్షేత్రంలో బుధవారం ఆయిల్‌పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన రైతులో మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చన్నారు. ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పతంజలి ఆయిల్‌పామ్ ఫీల్డ్ అధికారి నరేందర్, క్షేత్ర సహాయకుడు కట్టగూరి రాము, రైతులు పాల్గొన్నారు.

రిటైర్డ్ లెక్చరర్ వీరయ్యకు నివాళి

రామగిరి(నల్లగొండ): ఎన్జీ కళాశాల రిటైర్డ్ లెక్చరర్ పీర్ల వీరయ్య సంతాప సభ బుధవారం నల్లగొండలో జరిగింది. పూర్వ విద్యార్థులు పాల్గొని వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ కళాశాలో జియాలజీ టాపర్స్‌కు ప్రతి సంవత్సరం రూ.50 వేలతో బంగారు పతకాన్ని వీరయ్య స్మారకార్థం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంజీయూ రిటైర్డ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.నరేందర్‌రెడ్డి, డిగ్రీ కళాశాలల ఆర్‌జేడీ డాక్టర్ జి.యాదగిరి, ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, ఇంద్రకంటి చంద్రయ్య, డాక్టర్ మధు, జి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు



నల్లగొండ బీట్ మార్కెట్‌లోని రామకోటి స్తూప ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు



పానగల్‌లోని శ్రీ ప్రహ్లాద వరద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు



కేతేపల్లి: చీకటిగూడెం రామాలయంలో..



మునుగోడు : సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు



నార్కట్‌పల్లి : గోపలాయపల్లి ఆలయంలో పూజలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ రాములునాయక్

రామగిరి(నల్లగొండ): తొలి ఏకాదశి పూజలను నల్లగొండ పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. భక్తులతో వైష్ణవ ఆలయాలు పోటెత్తాయి. వేడుకల్లో అర్చకులు, ఆలయాల కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

కట్టంగూర్ : తొలి ఏకాదశి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో గల ఆలయాల్లో భక్తులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో లోక కల్యాణార్థం సంకల్పించిన ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమం వసంతకాలం పూర్తి చేసుకుంది. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకాలు చేసి వార్షిక ఏకాదశి మహా యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు యజ్ఞంలో అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో గుడిపాటి సోమన్నసంధ్య, మీలా వేణుమాధవ్‌పావని, గుండు వెంకన్నస్వరూప, ఇల్లెందుల కృష్ణమూర్తి మణెమ్మ, పూజారి నర్సింగోజు భిక్షమాచారి, భక్తులు ఉన్నారు.

కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు బుధవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయాల్లో దేవతామూర్తుల విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.

నార్కట్‌పల్లి : తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో గల ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. చెర్వుగట్టులోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయం, గోపలాయపల్లి సమీపాన గల శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయం, నార్కట్‌పల్లిలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయాల్లో బుధవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అర్చకులు అభిషేకాలు చేశారు. గోపలాయపల్లి శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. వారికి అర్చకులు ఆశీర్వచనం చేసి సన్మానించారు. వేడుకల్లో శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, ఈఓ నవీన్‌కుమార్, నాగిరెడ్డి, బండారు శ్రీను పాల్గొన్నారు.

మునుగోడు: మండల కేంద్రంలోని శివరామక్షేత్రాలయంలో బుధవారం తొలి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ఆధ్వర్యంలో ఆలయంలో సత్యనారాయణ వ్రతం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి కొండోజు నవీన్‌చారి, ఆలయ కమిటీ సభ్యుడు పెరమాండ్ల ప్రమోద్, మొగుదాల నర్సింహ, తంగోళ్ల భిక్షం, పురోహితులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల వ్యాప్తంగా తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా ఆలయాల అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



నల్లగొండ ఛాయాసోమేశ్వరాలయంలో కొబ్బరికాయలు కొడుతున్న భక్తులు



కట్టంగూర్ : లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

కులమతాలకు అతీతంగా మొహర్రం

రామగిరి(నల్లగొండ): మొహర్రం పండుగను జిల్లా కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పాతబస్తీలో పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం సవార్ల ఊరేగింపు ప్రారంభించారు. పాతబస్తీ నుంచి క్లాక్ టవర్ మీదుగా పానగల్ వరకు పీర్ల ఊరేగింపు నిర్వహించారు.

చండూరు : కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ మొహర్రం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చండూరు మండలం చామలపల్లి గ్రామంలో తొలి ఏకాదశి సందర్భంగా సీతారామాంజనేయ స్వామి ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇడికూడ గ్రామంలో జరుగుతున్న మొహర్రం పండుగలో పాల్గొని సవారుకు దట్టి కట్టి మొక్కులు తీర్చుకున్నారు. తదుపరి సవారు ఎత్తు ఎత్తుకున్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓంకారం, పల్లె వెంకన్న, అనంత చంద్రశేఖర్‌గౌడ్, తోటి వెంకటేష్‌యాదవ్, రవికుమార్ పాల్గొన్నారు.



చండూరు : చామలపల్లి గ్రామంలో పీరుకు దట్టీ కడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

త్యాగానికి ప్రతీక మొహర్రం

మునుగోడు: త్యాగానికి ప్రతీక మొహర్రం పండుగని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మునుగోడు మండలంలోని కోతులారం గ్రామంలో మొహర్రం పండుగలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పీర్లకు దట్టీలు కట్టి మొక్కులు తీర్చుకున్నారు.మాజీ సర్పంచ్ జాజుల పారిజాతసత్యనారాయణ, కృష్ణయ్య, బత్తుల యాదయ్య, ఏపూరి యాదయ్య, కర్నాటి అంజయ్య, కొండూరి నర్సింహ, ఎస్‌కె హిమావళి, జహగీర్‌భాష తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని పలు గ్రామాల్లో మొహర్రం పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఇంటి ముందుకు వచ్చిన పీర్లకు ప్రజలు దట్టిలు కట్టి మొక్కులు తీర్చుకున్నారు.

నార్కట్‌పల్లి : మొహర్రం పండుగను బుధవారం మండలంలోని అమ్మనబోలు, కొండపాకగూడెం, మాండ్ర గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కొమ్మనబోయిన మల్లేషం, సైదులు, రమేష్, కన్నెబోయిన సతీష్, సురేష్, లవకుమార్, రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మొహర్రం పండుగను మండల ప్రజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఎరసానిగూడెం, పరడ, బొల్లేపల్లి, ఈదులూరు, పిట్టంపల్లి, కట్టంగూర్, అయిటిపాముల గ్రామాల్లో పీర్లను ఊరేగించారు. భక్తులు కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆయా గ్రామాల్లోని బావుల్లో పీర్లను నిమజ్జనం చేశారు.

మర్రిగూడ : మొహర్రం పండుగ సందర్భంగా రాంరెడ్డిపల్లి, మేటిచందాపురంతోపాటు పలు గ్రామాల్లో పీర్లను ఊరేగించారు. నిర్వాహకులు బండి హన్మంతు, ఎండీ.గౌస్, బండి మధుకర్, వడ్డె నరేష్, రాములు, యాదయ్య, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మొహర్రం పండుగను మండలంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో భక్తులు పీర్లకు పూజలు నిర్వహించి కానుకలు సమర్పించుకున్నారు.



నార్కట్‌పల్లి : అమ్మనబోలులో పీర్ల ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు



మునుగోడు: కోతులారం గ్రామంలో పీర్ల ఊరేగింపులో పాల్గొన్న జాజుల శ్రీనివాస్‌గౌడ్



నకిరేకల్ : చందుపట్ల గ్రామంలో..

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న కౌన్సిలర్ కరుణాకర్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : పట్టణంలోని ఆరో వార్డు పరిధి ఏఆర్ నగర్‌కు చెందిన వెంకన్నగౌడ్ ఇటీవల మృతిచెందాడు. దీంతోవార్డు కౌన్సిలర్ కర్నాటి కరుణాకర్‌రెడ్డి బుధవారం రూ.10 వేలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

స్వాతంత్ర్య సమరయోధుడు యాదగిరిరెడ్డికి ఘన నివాళి

శాలిగౌరారం: స్వాతంత్ర్య సమరయోధుడు చామల యాదగిరిరెడ్డి 102వ జయంతిని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషంట్లకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. డీసీసీ కార్యదర్శి గూని వెంకటయ్య , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, షేక్ ఇంతియాజ్, చామల వెంకటరమణారెడ్డి, మల్లయ్య, నర్సింహ, కృష్ణమూర్తి, యాదయ్య, శ్రీను, మహేశ్, నరేశ్, సతీష్, చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, అవిలయ్య, రమేశ్; గణేశ్, యాదగిరి, అంజయ్య పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నేడు రుణమాఫీ సంబరాలు

మర్రిగూడ : ప్రభుత్వం రైతులకు రూ.లక్షలోపు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఏఓ హేమలత తెలిపారు. ఈ సందర్భంగా సీఎం నిర్వహించనున్న వీడియో కాన్ఫరెన్స్‌కు రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

కార్యాలయంలో మార్పులు చేయండి

మునుగోడు: స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ నిర్మాణంలో చిన్నచిన్న పొరపాట్లు జరిగాయని, వాటిని సరిచేసి వినియోగించేందుకు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. మునుగోడులోని చండూరు రోడ్డులో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని బుధవారం ఆయన పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. గదులకు వెంటిలేషన్ సరిగా లేదని, ప్రజలను కలిసేందుకు ప్రత్యేకంగా సమావేశ మందిరం ఏర్పాటు చేయాలన్నారు. ప్రహరీ చుట్టూ మొక్కలతోపాటు పచ్చని గడ్డి ఏర్పాటు చేయాలన్నారు.



అధికారులకు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే

ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఏఈ శిరీష్ కుమార్, పబ్బు రాజు గౌడ్, భీమనపల్లి సైదులు తదితరులు ఉన్నారు.